

పొన్నాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన ఖిలాషాపురం గ్రామస్తులు

## బీసీల పక్షపాతి సీఎం కేసీఆర్

**నల్లా నర్సింహులు వర్ధంతి వేడుకల్లో బీఆర్ఎస్ నేత పొన్నాల**

జనగామ చౌరస్తా, నవంబర్ 5 : బీసీల పక్షపాతి సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో పద్మశాలి సంఘం (పోపా) ఆధ్వర్యంలో కామ్రేడ్ నల్లా నర్సింహులు 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమా నికి పొన్నాల ముఖ్యఅతిథిగా హాజరై కలెక్టరేట్ ఎదుట ఉన్న నల్లా నర్సింహు లు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజ బాగు కోసం నిస్వార్థంగా సేవలందించిన మహోన్నత వ్యక్తి నల్లా నర్సింహులు అని కొనియాడారు. అనంతరం ఖిలాషాపూర్ గ్రామం నుంచి వచ్చిన మాజీ మంత్రి పొన్నాల చిన్ననాటి మిత్రులు, సన్నిహితులు, పరిచయస్తులు 40మంది బీఆర్ఎస్‌లో చేరగా కండువాలు కప్పి పొన్నాల వారిని ఆహ్వానించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల బాలరాజు, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ సీహెచ్ రాజమౌళి, డాక్టర్ శ్రీనివాస్, ధర్మపురి శ్రీనివాస్, మాజిద్, ఎనగందుల కృష్ణ, సింహాద్రి, మహేశ్, పిట్టల రాజేశ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న నర్మెట మైనార్టీ ప్రతినిధులు

## 'మైనార్టీల మద్దతు బీఆర్ఎస్‌కే'

నర్మెట, నవంబర్ 5 : బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలకు సముచిత స్థానం కల్పిస్తున్నందున తమ మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఇస్తూ, సీఎం కేసీఆర్ వెంటే తామంతా ఉంటామని జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, మైనార్టీ నాయకులు ఎండీ ఆలీమొద్దీన్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ అన్ని వర్గాలను అక్కున చేర్చుకుంటున్న సీఎం కేసీఆర్ వెంటే ఉంటామన్నారు. సమావేశంలో ఎండీ అజార్, రజాక్, అత్తార్, షారూక్, సలీముద్దీన్, తన్వీర్, యాకూబ్, తేహార్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు హెల్మెట్లు పంపిణీ

బచ్చన్నపేట, నవంబర్ 5 : మండల పరిధిలో వివిధ దినపత్రికల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు ఆదివారం మండల బీఆర్ఎస్ నాయకులు, కేశిరెడ్డిపల్లి వాసి ఇమ్మడి జితేందర్‌రెడ్డి హెల్మెట్లు అందించారు. తన సొంత ఖర్చులతో పదిమంది పాత్రికేయులకు హెల్మెట్లు అందించారు. నిత్యం సమాజశ్రేయస్సుకు పాటుపడే జర్నలిస్టులు ఎలాంటి ప్రమాదాల బారినపడకుండా ఉండేందుకు తనవంతుగా హెల్మెట్లు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వేముల స్వప్నాసాగర్‌గౌడ్, కేశిరెడ్డిపల్లి ఎంపీటీసీ కర్ణాల వేణుగోపాల్, బీఆర్ఎస్ నేత మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కాపర్తి హరిప్రసాద్‌లతోపాటు పాత్రికేయులు పాల్గొన్నారు.

# జనగామను అభివృద్ధి చేసే బాధ్యత నాదే

- ఒక్కసారి అవకాశం ఇవ్వండి..
- జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- పలు వార్డుల్లో ఇంటింటా ప్రచారం

జనగామ నమస్తే తెలంగాణ, నవంబర్ 5: రానున్న రోజుల్లో పోరాటాల గడ్డ జనగామను అన్ని రంగాల్లో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత తనదే అని, అందుకు ప్రజలు తనను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలోని 6,7,8,9, వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కారుగుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. మీ సేవకుడిగా ఎల్లప్పుడూ మీ సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందించేందుకు తనవంతుగా బాధ్యత నెరవేరుస్తానన్నారు. ప్రజలకు పూర్తిస్థాయిలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎం కేసీఆర్ ప్రభుత్వం రావాలన్నారు. అర్హులకు ప్రభుత్వ ఫలాలు అందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానికు లు పాల్గొన్నారు.



వార్డుల్లో ప్రచారం చేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పార్టీ శ్రేణులు



పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి ప్రచార ర్యాలీలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

## ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడాలి : డీఈవో

జనగామ చౌరస్తా, నవంబర్ 5 : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడేలా ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాలని జనగామ డీఈవో కే రాము సూచించారు. జిల్లా కేంద్రంలోని బతుకమ్మకుంట ఏరియాలో గల ఎస్ఎస్ఎన్ గార్డెన్‌లో రాష్ట్ర పరిశోధన విద్యా సంస్థ వారి సహకారంతో విల్ టు కెన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్ డైరెక్టర్ రామేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు 40రోజుల ఆన్‌లైన్ ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం 300మంది ఉపాధ్యాయులకు ప్రత్యక్ష తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో రాము మాట్లాడుతూ ఉచిత శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విల్ టు కెన్ డైరెక్టర్ రామేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 18 జిల్లాల్లో ఆంగ్లంపై ఆన్‌లైన్ తరగతుల ద్వారా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం రామేశ్వర్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో భగవాన్, నోడల్ అధికారి రాజేందర్, పీజీ హెచ్ఎంలు నామాల సత్యనారాయణ, సంపత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈవో కే రాము

## మృతుడి కుటుంబానికి పరామర్శ

నర్మెట, నవంబర్ 5 : మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన గంగం మహేందర్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. బీఆర్ఎస్ నాయకులు ఆదివారం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పుట్ట కృష్ణంరాజు, ఎంపీటీసీ లక్ష్మీసిద్ధయ్య, గంగం ప్రవీణ్‌రెడ్డి, కుంటి కమలాకర్, కుంటి రమేశ్, లక్ష్మయ్య, అంజయ్య పాల్గొన్నారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- కాంగ్రెస్ నుంచి భారీగా చేరికలు
- కండువాలు కప్పి ఆహ్వానించిన 'పల్లా'
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య

బచ్చన్నపేట, నవంబర్ 5 : సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధిని చూసి జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరా రు. ఆదివారం మండలంలోని పడమటికేశ్వాపూ ర్ గ్రామానికి చెందిన 40మంది కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఆయన గులా బీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం వారిని ఉద్దేశించి పల్లా మాట్లాడుతూ బంగారు తెలంగాణలో భాగస్వాములు అయ్యేందుకు వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలు తెలంగాణ ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. కేసీఆర్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని తెలిపారు. ప్రతి పల్లెలో ప్రజల అవసరాలను గుర్తించి వాటిని తీర్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రతి పల్లెకు శ్మశానవాటిక, పల్లెప్రకృతి వనం, నర్సరీ, క్రీడా ప్రాంగణాలు, డంపింగ్‌యార్డులు సమకూర్చినట్లు తెలిపారు. రైతు సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టారని పల్లా తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా భావించిన కేసీఆర్‌ను తిరిగి మూడో సారి ఆశీర్వదించాలన్నారు. జనగామ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న తనను నిండు మనసుతో అక్కున చేర్చుకుని ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో తాండ్ర అఖిలేశ్‌రెడ్డి, శేరి యాదగిరి, గూడ రాజిరెడ్డి, వడల అజయ్, సింగరి రమేశ్, జంగిటి మధు, గొల్లపల్లి గోపి, గౌరి శ్రీకాంత్, తాడెం స్వామి, తమ్మలి నవీన్, కొన్నె ప్రశాంత్, శేరి రా జు, వడాల స్వామి, అరవింద్, తుపాకుల రాకేశ్, సింగరి శ్రీకాంత్, కృష్ణ, చిన్నారెడ్డి, విశాల్, ప్రశాం త్ ఉన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు చల్లా తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, నాయకులు గోపాల్, బాలమల్లు, బావండ్ల కృష్ణంరాజు, హరిప్రసాద్ పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## సతీశ్‌రెడ్డి కుటుంబానికి ప్రముఖుల పరామర్శ..

బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు గ్రామ సర్పంచ్ గంగం సతీశ్‌రెడ్డి , సీనియర్ జర్నలిస్టు మహేశ్‌ల తండ్రి రాంరెడ్డి ఇటీవల మృతి చెందగా ఆదివారం స్వగ్రామంలో దశదిన కర్మ జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు హాజరై రాంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, ప్రెస్‌అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు మారుతీసాగర్, మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగంగౌడ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, రాష్ట్రవిద్యాశాఖ డైరెక్టర్ దేవసేనా, రాష్ట్ర ఆప్కోమాజీ చైర్మన్ మండల శ్రీరాములు, చేర్యాల ఏఎంసీ చైర్మన్ మల్లేశ్, లింగాలఘన్‌పూర్ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబాన్ని ఓదార్చారు. కార్యక్రమంలో మండల నాయకులు చంద్రారెడ్డి, మల్లారెడ్డి, నరెడ్ల బాల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్, ఇమ్మడి జితేందర్‌రెడ్డి, నరేందర్, షబ్బీర్, ఉపేందర్‌రెడ్డి, సందీప్, కరికె కరుణాకర్, రాజు, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, వైస్‌చైర్‌పర్సన్ మద్దికుంట రాధ పాల్గొన్నారు.